# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 04 జూన్ 2024, పేజీలు 06


## 2వ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,03జూన్, సూర్య మేజర్ న్యూస్**

లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలోని 002-చెన్నూర్(ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 13న జరిగిన ఎన్నికలకు సంబంధించి ఈ నెల 4వ తేదీన జరుగునున్న ఓట్ల లెక్కింపు కొరకు అవసరమైన పోలింగ్ సిబ్బంది 2వ విడత ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కౌంటింగ్ పరిశీలకులు విజయ ఈ రవికుమార్ సమక్షంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), 003-బెల్లంపల్లి (ఎస్.సి.) అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వి.రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్), 002-చెన్నూర్ (ఎస్.సి.)అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి డి.చంద్రకళతో కలిసి కౌంటింగ్ సిబ్బంది 2వ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా ఈ నెల 4వ తేదీన కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి14సాధారణ టేబుళ్ళు, 1 పరిశీలకుల టేబుల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి టేబులు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్,ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, అదనపు సిబ్బందితో కలుపుకొని ప్రతి నియోజకవర్గానికి 18 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులు, 18 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. అధికారులు, సిబ్బంది తమకు కేటాయించిన విధులనుసమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య,లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి,ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్,ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




### ఎలాంటి పొరపాట్లు లేకుండా


## పకడ్బందీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,03జూన్, సూర్య మేజర్ న్యూస్**

లోకసభ ఎన్నికలు-2024లో భాగంగా ఈ నెల 13న జరిగిన పోలింగ్కు సంబంధించి జూన్ 4వ తేదీన జరుగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ పరిశీలకులు విజయ ఈ రవికుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి వి. రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్), 002-చెన్నూర్ (ఎస్.సి.) అసెంబ్లీ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి డి.చంద్రకళతో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులకు ఏర్పాటు చేసిన 2వ విడత శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. తరువాయి...2లో





## వామ్మో..జూన్

- బడిబాట, పొలం బాటలో అప్పుల వేట!
- సేద్యానికి, చదువులకూ ఒకేసారి ఖర్చులు
- భారంగా మారిన పంట పెట్టుబడులు, స్కూల్ ఫీజులు
- సామాన్యుడికి జూన్ గుబులు

3/లో




### గ్రూప్-1 అభ్యర్థులు ఉదయం 10 గం.లలోగా

## పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ,03జూన్, సూర్య మేజర్ న్యూస్ :**

జూన్ 9వ తేదీన జిల్లాలో జరగనున్న గ్రూప్-1 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 10 గం.ల లోగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్-1 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 384 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను ఒక రోజు ముందుగా నిర్ధారించుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 3 కిలోమీటర్ల మేర 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ప్రత్యేక బస్సులు, నిరంతర విద్యుత్ సరఫరా, వేసవి ఉష్ణోగ్రత దృష్ట్యా ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, మందులు, ప్రథమ చికిత్స కిట్లు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. బూట్లు, మొబైల్ ఫోన్లు, ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగదని, జూన్ 9వ తేదీన ఉదయం 10గం.ల తరువాత పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీరు ఇతరత్రా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో అధికారులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సమన్వయంతో పని చేస్తూ పరీక్షలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



ఎలాంటి పొరపాట్లు లేకుండా

# పకడ్బంధీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 002-పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ నెల 13న జరిగిన పోలింగ్కు సంబంధిత జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో జరిగే ప్రతి అంశం భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించవలసి ఉంటుందని, జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోనికి సరైన అనుమతి లేని వారిని, మొబైల్ ఫోన్లను అనుమతించరాదని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందికి జారీ చేసిన అనుమతి పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకురావాలని, జూన్ 4వ తేదీన ఉదయం 8 గం.లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఉదయం 7.30 గం.ల లోపు అధికారులు, సిబ్బంది హాజరు కావాలని తెలిపారు. లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అయిన వెంటనే 17సి ప్రకారం కంట్రోల్ యూనిట్లో పోలైన ఓట్లను సరి చూసుకోవాలని,సరిగా లేనట్లయితే సహాయ రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. లెక్కింపు సమయంలో పోటీలో ఉన్న అభ్యర్థికి సంబంధించి కౌంటింగ్ ఏజెంట్ లేవనెత్తిన అనుమానాలను నివృత్తి చేయాలని తెలిపారు. వి.వి. ప్యాట్ కౌంటింగ్ బూత్లో ఏదైనా 5 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి లెక్కింపు జరుగుతుందని తెలిపారు.లెక్కింపు సమయంలో వెలువరించే



ఫలితాల వివరాలను సూక్ష్మ పరిశీలకులు,పర్యవేక్షకులు ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా నమోదు చేసుకోవాలని,కౌంటింగ్ సమయంలో క్రమశిక్షణ పాటించాలని తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు హాజరయ్యే ఎన్నికల అధికారులు,సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు,విద్యుత్ సరఫరా,ఇంటర్నెట్ ఇతరత్రా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,ఓ.ఆర్.ఎస్.,వైద్య సిబ్బంది,అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ ఇతరత్రా ప్రతి అంశంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి ప్రతి అంశాన్ని పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా

# అప్రమత్తంగా ఉండాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు భానేష్**



**బెల్లంపల్లి, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి కొండు బానిష్ మాట్లాడుతూ ఖరీఫ్ పంట సాగులో నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని అనేక కంపెనీలు రైతులను మోసం చేసినందుకు దళారీల తోని విత్తనాలు అమ్మించి రైతులను మోసం చేయటం జరుగుతుందని దీనిపై అధికారులు నిరంతరం దృష్టి సారించి నకిలీ విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం నుండి రైతులకి అవసరమైన విత్తనాలు రైతులందరికీ ఇవ్వాలని అలాగే దళారీలకు కఠినమైన శిక్షలు ఉండాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో, ఇందారపు రాజేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రైతు సంఘం,చదువుల దుర్గమ్మ బెల్లంపల్లి మండల ఉపాధ్యక్షులు రైతు సంఘం,ఎటకారి శంకరమ్మ, పోతుల వేణి లక్ష్మీకాంత, ఎట కారి పుల్లక్క, పంబాల అంజి, జక్కం రాజు, ఎటకారి అంజి బాబు, తదితరులు పాల్గొన్నారు,

## పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రత్యేక పూజలు

**రామకృష్ణాపూర్, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్.**

దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రేపు వెలువడే సందర్భంగా సోమవారం చెన్నూర్ నియోజక వర్గం క్యాతనపల్లి



మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక రాజ రాజేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇటీవల 7 విడతల్లో దేశ వ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చెయ్యాలని ముఖ్యంగా పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ భారీ మెజరితో గెలుపొందాలని పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, మహంకాళి శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, గోపు రాజం, పలిగిరి కనకరాజు, మొకనపల్లి రామకృష్ణా, పూల్లూరి కళ్యాణ్, లంక రాజేష్, రాజేందర్ ,మహిళ నాయకురాలు లావణ్య,విజయ తదితరులు.




## ఆశా వర్కర్లకు నిర్వహిస్తున్న రాత పరీక్షలను ప్రభుత్వం రద్దు చేయాలి



**లక్ష్మణ చాంద,జూన్ 3,సూర్య మేజర్ న్యూస్,**

ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాత పరీక్షలను రద్దు చేయాలని లక్ష్మణ చంద పి ఎస్ సి లో ఆశ వర్కర్లు సోమవారం రోజున డాక్టర్ ప్రత్యూష కు వినతిపత్రం అందజేశారు. ఆశ వర్కర్ల అధ్యక్షు రాలు విజయ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే అందజేయా లని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 18000 రూపాయల వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఆడెపు శారద, రత్నమాల, భూదేవి, వనిత, సునీత, పుష్ప, నవనీత, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఉన్న సమస్యలను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ రాజు రసత్యం

**ఖానాపూర్ రూరల్ జూన్ 3,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని బస్టాండ్ ఏరియాలో ఉన్నటువంటి గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలు లేవని విద్యార్థులు ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంకి తెలియజేయడంతో సోమవారం గ్రంథాలయానికి వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను గురించి అడిగి తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటగా బోరు మోటర్ లేక విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం లేదని త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని, మున్సిపాలిటీ కార్యాలయం తరఫున పారిశుద్ధ్య పనులను చేయిస్తామని విద్యార్థులు బాగా చదువుకుని అన్ని రంగాల్లో



ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు మనల శంకర్ , జాహిద్ బాయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాపూర్ సిమెంట్ కంపెనీ పర్మినెంట్ ఉద్యోగి మేకల రాజేష్ మృతికి కంపెనీ యాజమాన్యం న్యాయం చేయాలి

**- కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్**



**బెల్లంపల్లి, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:**

దేవపూర్ సిమెంట్ కంపెనీ పర్మినెంట్ ఉద్యోగి మేకల రాజేష్ మృతికి కంపెనీ యాజమాన్యం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి రత్నం ప్రదీప్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం విధి నిర్వహణలో ఉండగా కోతుల దాడిలో గాయపడి చికిత్స పొందుతు ఈరోజు మరణించడం జరిగింది.అయన కుటుంబానికి కంపెనీ యాజమాన్యం న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూ గేట్ ముందు కుటుంబ సభ్యులతో బైటయించడం జరిగింది.కంపెనీలో పని చేస్తున్న ఒక ఉద్యోగి రక్షణ కల్పించడం యాజమాన్యం బాధ్యత తీసుకపోవడం వల్ల ఈరోజు ఒక ఉద్యోగి చనిపోయాడు వెంటనే ఈ కుటుంబానికి న్యాయం చేయాలనీ ఈ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఎక్సగ్రెషియా ప్రకటించాలని కంపెనీ యూనియన్ మరియు కాంగ్రెస్ నాయకులు యాజమాన్యంతో మాట్లాడి ఒప్పించడం జరిగింది.

## వివాహానికి హాజరైన గజానంద్ నాయక్

**జైనూర్ జూన్ 03 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండల కేంద్రానికి చెందిన రాథోడ్ జైతాలాల్ కుమార్తె వివాహం నార్నూర్ లో జరిగింది. వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు, సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. పిపిసిస్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, రెడ్డి నాయక్, రాథోడ్ దత్తారాం, చౌహాన్ యశ్వంత్ రావు వసంత్ ఆడే, దేవికా బాయి, కాంగ్రెస్ యువ నాయకుడు కోర్రల మహేందర్, రాథోడ్ దిలీప్, బాలాజీ జాదవ్, అవినాష్ ఆడే, ప్రేమ్ సెట్, అశోక్ రాథోడ్, మోతీలాల్,బిక్కు, అనిల్ నాయక్,సంతోష్, బాబు లాల్ మరియు కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

# వామ్మో...జూన్



**-బడిబాట, పొలం బాటలో అప్పుల వేట! - సేద్యానికి, చదువులకూ ఒకేసారి ఖర్చులు - భారంగా మారిన పంట పెట్టుబడులు, స్కూల్ ఫీజులు - సామాన్యుడికి జూన్ గుబులు**

**బోథ్ జూన్ 03 సూర్య మేజర్ న్యూస్:**

పిల్లలు బడి బాట..తల్లిదండ్రులు పొలంబాట పట్టే సమయం ఆసన్నమైంది.వానాకాలం పంటల సాగుకు రైతులు ఈనెలలోనే సన్నద్ధమవుతుండగా,కొత్త విద్యాసంవత్సరం సైతం షురూ కానుంది. దీంతో అందరిలోనూ'జూన్ గుబులు'ప్రారంభమైంది. వ్యవసాయంలో పెట్టుబడులు ఎంత అవసరమో,పిల్లల చదువులకూ అంతకన్నా ఎక్కువే అవసరమ వుతోంది. రెండింటికీ ఒకే సమయంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితుల్లో సామాన్యుడు ఇబ్బంది పడుతున్నాడు. ఇదే సమయంలో వ్యవసాయంలో పెట్టుబడులు పెరగడం, చదువులకు సంబంధించిన ఫీజులు, ఇతర ఖర్చులు కూడా పెరిగి జూన్ నెల ఎలా గట్టెక్కేదని ఆవేదన చెందుతున్నారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఎదురవుతోంది.వ్యవసాయంలో ఏడాదికేడాది పెట్టుబడులు పెరగడం,తెగుళ్లు, వడగళ్ల వానలతో దిగుబడులు తగ్గిపోయి చిన్న, సన్నకారు రైతులకు పెద్దగా మిగులుబాటు ఉండకపోగా,రెక్కల కష్టం కూడా దక్కడం లేదు.దీంతో వచ్చే సీజన్ లో పెట్టుబడులకు అప్పులు చేయాల్సిందే. పంటలసాగుకు, పిల్లల చదువుకు అప్పులు చేయాల్సిన పరిస్థితుల్లో సామాన్యుడు ఇబ్బంది పడుతున్నాడు.

**అప్పులు చేయాల్సిందే..**

ఏటా జూన్ నెలలో పంటల సాగు, పిల్లల చదువుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఏకకాలంలో రెండు రకాల ఖర్చులు భారంగా మారాయి. అవసరమైన సమయంలో బ్యాంకుల్లో రుణాలు లభించని పరిస్థితుల్లో వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేస్తున్నారు. ఎక్కువ వడ్డీలు కూడా పేద, మధ్య తరగతి వర్గాలకు ఇబ్బందికరంగా తయారవుతోంది. ఏది ఏమైనా జూన్ నెల గట్టెక్కడం సామాన్యుడికి సవాల్ అనే చెప్పాలి!

**పెరిగిన పంట సాగు ఖర్చులు**

జిల్లాలో మెజారిటీ ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. దాదాపు లక్షల మందికి పైగా రైతులు పంటలు సాగు చేస్తున్నారు. గతంలో ఎడ్ల నాగళ్లతో దుక్కిదున్నేవారు. ప్రస్తుతం 90 శాతానికి పైగా రైతులు దుక్కిదున్నేందుకు ట్రాక్టర్లనే వినియోగిస్తున్నారు.దీంతో దుక్కిదున్నడం నుంచి విత్తనం వేసే వరకు ఖర్చు రెట్టింపు అవుతోంది. విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు పెట్టుబడులు అవసరమవుతాయి. ప్రభుత్వం పెట్టుబడి కోసం రైతుబంధు ద్వారా ఎకరాకు పంటకు రూ.5 వేలు అందిస్తున్నా, అవి ఏమాత్రం సరిపోవడం లేదు. ఏ పంట వేయాలన్నా తొలినాళ్లలోనే పెట్టుబడులు ఎకరాకు తక్కువలో తక్కువ రూ.20 వేలు ఖర్చు చేయాల్సిందే. ప్రభుత్వం అందించే పెట్టుబడి సాయం ఏమూలకు సరిపోదు. దీంతో పెట్టుబడుల కోసం నానా ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు అంటున్నారు.

**చదువులకు ఖర్చు ఎక్కువే**

జిల్లాలోని 700 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు లక్ష 29 వేల పై చిలుకు మంది,గురుకుల పాఠశా లల్లో 10 వేల మంది విద్యార్థులు చదువు తున్నారు. అలాగే జిల్లాలోని 103 ప్రైవేటు పాఠశాలల్లో 50 వేల పైచిలుకు విద్యార్థులు ఉండగా, ఇతర ప్రాంతాల్లోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో మరో ఇరవై వేల మంది వరకు చదువుతున్నట్లు అంచనా.ప్రభుత్వ పాఠ శాలల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందిస్తున్నప్పటికీ నోట్బుస్తకాలు పెన్నులు,పెన్సిళ్లు,బ్యాగులు కొనుక్కోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు తొంబై శాతం మంది పేద విద్యార్థులే చదువు తారు.ప్రైవేటు బడుల్లో చదివే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు, బ్యాగులు, షూస్ కోసం తక్కువలో తక్కువ రూ.10 వేల వరకు ఖర్చు చేయాల్సిందే. ఏడాదికి తక్కువలో తక్కువ రూ.20 వేల నుంచి రూ.50వేల వరకు ఫీజుల కోసం వెచ్చించాల్సిన పరిస్థితి. ఇద్దరు పిల్లలు ఉంటే వాళ్లకు అయ్యే ఖర్చు రూ.50 వేలపైనే ఉంటుంది. ఇదిలా ఉండగా ఇంటర్, డిగ్రీ,ఇంజినీరింగ్ తదితర ఉన్నత విద్యకోసం లక్షల్లో ఖర్చు చేయాల్సి వస్తోంది.

కడెం ప్రభుత్వాసుపత్రిలో

# రోగులకు దిక్కెవరు !

**- వైద్యం చేయవలసిన డాక్టర్ ప్రైవేట్ క్లినికులు పెట్టుకొని ఆసుపత్రికి డుమ్మా - ఆసుపత్రికి వచ్చిన రోగులకు తాత్కాలిక వైద్య సేవలు - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు**



**కడెం,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్ :**


కడెం ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. అనంతరం సునకారి రాజేష్ మాట్లాడుతూ ఆస్పత్రిలో రెగ్యులర్ డాక్టర్ శివకుమార్ ఉన్నప్పటికీ ఈయనకు పెంబి,కడెం,ఖానాపూర్ ఆస్పత్రులకు ఇన్చార్జిగా ఉన్నారు అన్నారు. కడెం ఆసుపత్రిలో సంవత్సరాల తరబడి పేద మధ్యతరగతి ప్రజలకు సరైనటువంటి వైద్యం అందలేక పోతుంది అని అన్నారు. ఈ ఆస్పత్రికి రెగ్యులర్ డాక్టర్ ఉన్నప్పటికీ, విధులకు సరిగా రాకుండా మిగతా రెండు చోట్ల ఇన్చార్జి ఉన్న ఆస్పత్రిలలో డ్యూటీ చేసినట్లు చూపిస్తున్నారు అని అన్నారు . ఈ డాక్టర్ కి ఖానాపూర్ లో ప్రైవేట్ క్లినిక్ ఉండడం వలన ప్రభుత్వ ఆస్పత్రిని నిర్లక్ష్యం చేస్తున్నారు అని మండి పడ్డారు. ఈ విషయంపై తమ పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు డిఎంహెచ్వో ధన్ రాజుకి మరియు జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని వాపోయారు. ఈ ఆస్పత్రిలో చుట్టుపక్కల అనేక మారుమూల గ్రామాల గిరిజన పేద ప్రజలు జీవిస్తున్నారు అని,అత్యవసరంగా ఈ ఆస్పత్రికి వస్తే సిబ్బంది కొరత వలన రోగులు సరైన వైద్యం అందుతలేదు అని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకులు మారిన ప్రభుత్వ ఆసుపత్రి తీరు మారడం లేదనీ అన్నారు.ఈ జిల్లాకు వచ్చిన డిఎంహెచ్ఓ నీ కలిసి ఈ ఆసుపత్రి వివరాలన్నీ తెలియజేశాం కానీ పరిస్థితులన్నీ చక్కగా దిద్దుతానని మాట ఇచ్చి మర్చిపోతున్నారు అని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై,సిబ్బందిపై డిఎంహెచ్వో ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు చెప్పాలన్నారు. ఈ ఆస్పత్రిలో సిబ్బంది కొరత ఉంది,దానికి తోడు ఉన్న సిబ్బంది రోగులపైన దురుసుగా ప్రవర్తిస్తున్నారని మాకు అనేక ఫిర్యాదులు అందాయి అని అన్నారు.మరికొందరు సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వస్తున్నారు అని అన్నారు. ఈ ఆస్పత్రిని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఎంఎల్ఏ పట్టించుకోని ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో సిబ్బందిని భర్తీ చేసి కొరాతా లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి విధులకు డుమ్మ కొడుతున్న డాక్టర్, సిబ్బందిని విధులనుండి తొలగించాలని అని అన్నారు. దీనికి పూర్తి




గా డిఎంహెచ్వో బాధ్యత వహించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.లేనియెడల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు దుర్గం లింగన్న, ఆకుల సత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాలలో గుండాయిజం,రౌడీయిజంను పెంచిపోషించింది మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ఆయన తనయుడు నడిపెల్లి విజిత్ రావు కాదా?

**- కాంగ్రెస్ పట్టణ కమిటీ**



**మంచిర్యాల టౌన్, జూన్ 3,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ మాట్లాడుతూ ప్రశాంత వాతవరణంకు నెలవైన మంచిర్యాలలో గుండాయిజం,రౌడీయిజంను పెంచిపోషించింది మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, ఆయన తనయుడు నడిపెల్లి విజిత్ రావు కాదా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు.దివాకర్ రావు కంటే ముందు ఎమ్మెల్యేలు గా పని చేసిన వారి పాలనలో ఎప్పుడు గొడవలు జరగలేదని ఉప్పలయ్య గుర్తు చేశారు.దివాకర్ రావు ఎమ్మెల్యేగా గెలిచాక ఆయన తనయుడు విజిత్ రావు ప్రోత్సాహంతో గుండాలు,రౌడీలు పెట్రేగిపోయారని ఆరోపించారు.గతంలో బీజేపీ నిరసన కార్యక్రమాలు చేస్తే దాడులు చేయాలంటూ బీఆరెస్ పార్టీ శ్రేణులను విజిత్ రావు రెచ్చకొట్టడం దివాకర్ రావుకు కనిపించలేదా అని నిలతీశారు.గడప రాకేష్ పై జరిగిన దాడిని తాము కూడా ఖండిస్తున్నామని రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణను కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే కొకిరాల ప్రేమ్ సాగర్ రావుకు ముడిపెట్టడం దివాకర్ రావు అవివేకానికి తార్కానమని ఆయన ధ్వజమెత్తారు.గతంలో అనేక దౌర్జన్యాలకు పాల్పడిన రాకేష్ కు దివాకర్ రావు అమాయకుడంటు కితాబు నివ్వడం శోచనీయమని అన్నారు.గడప రాకేష్ తన అనుచరులతో ఓ చిరు వ్యాపారి ఇంటిపై దాడి చేసి ఇంట్లోని ఫర్నిచర్లు ధ్వంసం చేసి మహిళలపై దాడి చేశాడని అప్పుడు మాజీ ఎమ్మెల్యేకు దాదాగిరిని దౌర్జన్యాన్ని ఎందుకు ఖండించలేదని ఆయన నిలదీశారు. అంతేకాకుండా తన బర్త్డే రోజున తల్వార్లు తిప్పి దాదాగిరి ప్రదర్శించాడని,అలాగే సురభి హోటల్లోకి చొరబడి దౌర్జన్యం చేసి వ్యాపారాన్ని దెబ్బతీయాలని ప్రయత్నం రాకేష్ చేయలేదా అని ఆయన ప్రశ్నించారు.అనేక వివాదాల్లో ప్రధాన కారకుడు అయినా రాకేష్ విజిత్ రావుకు ప్రధాన అనుచరుడని ఆయన విమర్శించారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో దివాకర్ రావులో ఓర్వలేని తనం స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపై దివాకర్ రావు విమర్శలు చేయడమే తప్ప మరో పని లేదని, ప్రజల సమస్యలపై నిరంతరం ఆలోచన చేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రేమ్ సాగర్ రావు పై ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు విశ్వసించబోరని స్పష్టం చేశారు.విజిత్ రావు యువకులను చెడు అలవాట్లకు బానిస చేసి తల్లిదండ్రులను క్షోభకు గురి చేశాడని తెలిపారు. దివాకర్ రావు ఓటమి చెందడంతో వారు ఎంతో ఆనందపడ్డారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రేమ్ సాగర్ రావుపై దాడులు చేయించడానికి రాయలసీమ,ఆంధ్ర నుంచి కిరాయి ముఠాను తీసుకురాలేదా అని నిగ్గతీశారు.మంచిర్యాల లో ఎలాంటి అలజడులు లేకుండా ప్రశాంతంగా ఉంటూ అభివృద్ధి చేయాలనేది ప్రేమ్ సాగర్ రావు లక్ష్యమని ఆయన అన్నారు.ప్రేమ్ సాగర్ రావు పై తప్పుడు ఆరోపణలు చేసిన దివాకర్ రావు వెంటనే ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఎక్కడ గొడవలు జరిగినా ప్రేమ్ సాగర్ రావుపై నెపం వేయాలని చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కూడా ప్రేమ్ సాగర్ రావు పై అనేక తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ ప్రజలు నమ్మకుండా 67 వేల మెజార్టీతో గెలిపించారని ఆయన గుర్తు చేశారు.

## చంద్రవెల్లి పాడి రైతు కొమ్ము మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి మండలంలోని చంద్రవెల్లి గ్రామస్తుడు కొమ్ము మల్లేష్ యాదవ్ 18 గొర్రెలు, గ్రామ శివారులోని పొలం వద్ద యూరియా కలిసిన నీరు త్రాగి 18 గొర్రెలు మరణించి రెండు లక్షల వరకు నష్టం జరిగింది, ఎమ్మెల్యే ఆదేశాలతో సోమవారం రోజున నష్టపోయిన కొమ్ము మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి



రామచందర్ మరియు టి పి సి సి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని ఎమ్మెల్యే దృష్టికి చరవాణి ద్వారా తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే కొమ్ము మల్లేష్ యాదవ్ తో మాట్లాడి తప్పకుండా మీకు తగిన న్యాయం అయ్యేలా చూస్తామని, ప్రభుత్వం నుంచి నీకు సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జాడి మహేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు చిలుముల శ్రీనివాస్, గజ్జెల్లి మల్లేష్,, యదానవేణి చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలకై పోరాడుతాం - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య



**శ్రీరాంపూర్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:**
గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆర్కె 7 గని పై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఇంటి నిర్మాణం కోసం తీసుకున్నటువంటి హెచ్బిఎల్ఆర్ఎస్ లోన్ ఇంటరెస్ట్‌ను గతంలో యాజమాన్యం కార్మికుడు తీసుకున్నప్పుడు ఉన్న లోన్ ఇంట్రెస్ట్ 8.3శాతం కంటే తక్కువ ఉంటే, తక్కువ మాత్రమే చెల్లించేవారని పెరిగిన ఇంట్రెస్ట్ ను కార్మికులకు చెల్లించేవారు కారని ఈ సమస్యను యాజమాన్యంతో మాట్లాడి 8.3% చెల్లించుటకు ఒప్పించామన్నారు. గతంలో కార్మికులు ఇల్లు నిర్మించుకొని1 సంవత్సరం లోపు లోన్‌కు దరఖాస్తు చేసుకుంటే లోన్ ఇచ్చేవారని సంవత్సరం దాటితే లోన్ ఇచ్చేవారు కాదని ఇప్పుడు ఒక్క సంవత్సరం నిబంధనను సడలింపు చేయడం జరిగిందన్నారు. సీఎంపీఎఫ్ లోన్ పెట్టుకున్న కార్మికులకు ఎటువంటి పైరవీలకు తావు లేకుండా 10 నెలలుగా పెండింగ్లో ఉన్న సిఎంపీఎఫ్ లోన్ల పరిష్కారం చేశామన్నారు. భవిష్యత్తులో కార్మికుల హక్కుల నూతన సాధన కోసం గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపులకు కార్మిక వర్గం అంతా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్క సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా,ఏరియా కార్యదర్శి మారుపల్లి సారయ్య, ఫిట్ కార్యదర్శులు బీరవీందర్, మురళీ చౌదరి, ఆకుల లక్ష్మణ్, గొల్లపల్లి రామచందర్, ప్రతాప్, రాజేందర్, సామిని సదానందం, చంద్రశేఖర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా - భూక్యా జాన్సన్ నాయక్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖానాపూర్ మండలంలోని బీర్నంది గ్రామ పంచాయతీ కొమ్ము తండా గ్రామానికి చెందిన సురేందర్,నరేష్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ వారిని సోమవారం పరామర్శించారు. వారి నివాసంలో సహాయకులు గా ఉండే నరేష్,సురేందర్‌లు త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.



అధైర్యపడవద్దు అండగా ఉంటాను అని, అన్ని విధాలుగా నేనున్నాను అని ధైర్యన్ని జాన్సన్ కల్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు గ్రామ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీగా దెబ్బటి సాయి చరణ్



**బెల్లంపల్లి, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్:**
జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గా బెల్లంపల్లి పట్టణంలోని రెండవ వార్డు కన్నాలబస్తికి చెందినదెబ్బటి సాయి చరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాయి చెరణ్ కు యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్ నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,జిల్లా అధ్యక్షుడు తాళ్ళ సంపత్ రెడ్డి,ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ల ఆదేశాల మేరకు సాయి చరణ్‌ను జిల్లా సెక్రెటరీగా నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తామారి సూరిబాబు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాతరి స్వామి, కన్నూరి వెంకటేశ్వర్లు,కంకటి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రంజిత్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పోచంపల్లి హరీష్, పట్టణ ప్రధాన కార్యదర్శి అసం అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11 నుంచి సదరం క్యాంపు

**నిర్మల్ జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**
జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే సదరం క్యాంపు తేదీలను డీఆర్డీవో విజయలక్ష్మి ప్రకటించారు. 11, 14, 19న ఆర్థోపెడికల్ హ్యాండిక్యాప్స్, 26న అంధులకు సదరం క్యాంపు ఉంటుందని వెల్లడించారు. ఈ నెల 5 నుంచి మీ సేవలో స్లాట్ బుకింగ్ చేసుకోవాలని కోరారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు మాత్రమే సదరం క్యాంపునకు హజరు కావాలన్నారు. సదరం క్యాంపు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉంటుందన్నారు.



సదరం క్యాంపు పత్రిక ప్రకటన

| క్ర.సం | తేది | స్థలం | వికలాంగత్వం |
|---|---|---|---|
| 1. | 11.06.2024 | Govt. General Hospital, Nirmal | Orthopedically Handicapped & CVA |
| 2. | 14.06.2024 | Govt. General Hospital, Nirmal | Orthopedically Handicapped & CVA |
| 3. | 19.06.2024 | Govt. General Hospital, Nirmal | Orthopedically Handicapped & CVA |
| 4. | 26.06.2024 | Govt. General Hospital, Nirmal | Visually Handicapped |

## ఖరీఫ్ కు సన్నద్ధం అవుతున్న రైతన్నలు



**ఇచ్చోడ జూన్ 03 సూర్య మేజర్ న్యూస్**
ఇచ్చోడ మండలపరిధిలో ఆయా గ్రామాల రైతులు ఖరీఫ్ సీజన్ కు పంట చేలను సన్నద్ధం అవుతున్నారు. ఇక్కడి వ్యవసాయం అధిక శాతం పోడు వ్యవసాయం, వర్షాధారిత వ్యవసాయం కావడంతో నైరుతి రుతుపవనాల ఆగమనం తర్వాతే ఇక్కడ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం అనాదిగా వస్తుంది.. పలు గ్రామాలలో రైతన్నలు తమకున్న ఆర్థిక వనరులతో పంటచేలను సిద్ధం చేస్తే మరికొందరు కుటుంబ సమేతంగా పంట చెలలో పనిచేసి ఎడ్ల జతతో నాగలితో దున్నడం,రొప్పడం,తుక్కు ఎరివేసి కాల్చివేసే పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. నూతనంగా పెట్టబోయే పంట చక్కటి దిగుబడి వచ్చేలా చేస్తుంటారు. మృగశిర కార్తె రోజున తొలకరి జల్లులు కురిసాక విత్తనాలను పంట చేలలో పెడతారు.

## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి చెక్ ను అందజేసిన జిల్లా ఎస్పీ



**ఆసిఫాబాద్ ప్రతినిధి 3 జూన్ సూర్య మేజర్ న్యూస్**
ఆసిఫాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుడిమేత జలపతిరావు 2023సంవత్సరం సెప్టెంబర్ నెలలో గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు కార్పస్ వీడో ఫండ్ క్రింద 60,000/- (అరవై వేల) రూపాయల చెక్ ను జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను,వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొనారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు సిబ్బంది వారి యొక్క ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి కుటుంబ సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏ.ఓ. ని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జిల్లా పోలీసు కార్యాలయ ఏ. ఓ శ్రీనివాస్, జిల్లా పోలీసు సంఘం అధ్యక్షుడు ఏం. విజయ శంకర్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ జలపతి రావు భార్య విజయ, అతని కుమారుడు వినోద్ లు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశాల ఎంపిక జాబితా విడుదల - ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు ధృవ పత్రాల పరిశీలన

**ఆసిఫాబాద్: ప్రతినిధి 3 జూన్ సూర్య మేజర్ న్యూస్**
కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఏప్రిల్ 7న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సాధించిన మెరిట్ ఆధారంగా రోస్టర్ ప్రకారం మొత్తం 100 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపిక జాబితా పాఠశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 5 నుండి 7వ తేదీ వరకు ఒరిజినల్ టి.సి., బోనఫైడ్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2ఫోటోలపాటు 2 సెట్లు జిరాక్స్ కాపీలతో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా హాజరు కాని విద్యార్థుల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

## రచయితల వేదిక ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



**నిర్మల్ ,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలో తెలంగాణ రచయితల వేదిక, కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులు, కళాకారులు మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర ఏర్పాటులో ఆత్మబలిదానం చేసుకున్న అమరవీరులను స్మరిస్తూ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో చక్రధర్, అంబటి నారాయణ, వెంకట్, రాజారావు, హన్మంతు, భీమేష్ తదితరులున్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**మందమర్రి టౌన్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన పట్టణ కాంగ్రెస్ నేతలు. పట్టణంలోని 3వ జోన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ పట్టణ సీనియర్ నాయకులు ఎండి ఖలీల్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా ఆయన నివాసంలో ఆయన భౌతికకాయానికి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులు అర్పించి, ఖలీల్



కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీపతి నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు చోటుమియా తల్లి ఇటీవల మృతి చెందగా, చోటుమియా కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు నూకల రమేష్, సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, గుడ్ల శ్రీనివాస్, రేవెల్లి శ్రీకాంత్, నేరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, కనకం రాజు, ఎండి జమీల్, ఎండి సుకూర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాదులోని జహంగీర్ పీర్ దర్గాలో ముక్కులు చెల్లించిన బెల్లంపల్లి తాజ్ బ్రదర్స్

**బెల్లంపల్లి టౌన్, జూన్ 3 సూర్య మేజర్ న్యూస్,** బెల్లంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన తాజ్ బాబా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ ఈ ముఖ్య కారణం టీపీసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరీస్వామి ఆదేశాల మేరకు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ అత్యధిక మెజార్టీతో గెలవాలని దర్గాలో చాదర్ సమర్పించడం జరిగింది. బాబా దర్గా షరీఫ్ 700 సంవత్సరాల చరిత్ర గల దర్గా ఈ దర్గాలో హిందూ ముస్లిం సిక్ ఇసాయి మొక్కులను చెల్లించు కుంటారు. నా తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఇస్మాయిల్ ఇమ్రాన్ శీనులాల్ గౌస్ ఉమెర్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సమీక్షా ఆర్ట్స్ అకాడమి సమ్మర్ క్యాంప్



**రామకృష్ణాపూర్, జూన్ 03, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమీక్షా ఆర్ట్స్ అకాడమీ వారిచే నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపు శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామకృష్ణాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను,గురువులను, ఇవేంట్ ఫౌండర్, అకాడమీ డైరెక్టర్ ను ఈ సందర్బంగా అభినందించడం జరిగింది. అనంతరం సమీక్షా ఆర్ట్స్ అకాడమీ ఇవేంట్ ఫౌండర్ ఎర్రవెల్లి



మెర్సీరాణి మాట్లాడుతూ, ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమ్మర్ క్లాస్ ప్రారంభించి ఈ రోజుతో 30 రోజులు విజయవంతం కావటం జరిగిందని,ఈ శిక్షణ శిబిరం సుమారు 100 మంది విద్యార్థులతో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. మొన్నటి వరకు పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు, ఇంట్లో మొబైల్స్ కు పరిమితం కాకుండా ఈ శిబిరంలో కొత్త నైపుణ్యాలను నేర్చుకున్నారని, అంతేకాకుండా మిగతా పిల్లలతో సంతోషంగా కలిసిపోవడం ఒంటరితనం నుండి బయటపడడం వంటివి నేర్చుకున్నారని అన్నారు. ఈ శిబిరంలో 11 డిపార్ట్మెంట్లో సుమారు 100 మంది బాల బాలికలు వేసవి శిక్షణ శిబిరాల్లో ఉత్సాహంగా పాల్గొని సంతోషం వ్యక్తం చేసారని తెలిపారు. మానసిక ఉల్లాసానికి దృఢత్వానికి నిష్ణాత్తులైన కోచ్ లను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. 11 డిపార్ట్మెంట్స్ విజయవంతం కావటానికి సహకరించిన గురువులకు, పిల్లల పేరెంట్స్, క్రీస్ట్ హైస్కూల్ ఫాదర్ బినోయ్ మతీ ఆల్ఫా కాన్వెంట్ హై స్కూల్ కరెస్పాండెంట్ సిస్టర్ జీనారోస్, హెడ్ మినిస్టర్ బ్లేస్సి సిస్టర్,సమీక్ష అకాడమీ డైరెక్టర్ ఎర్రవెల్లి శ్రీనివాస్‌కి,మీడియా మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు 30 రోజుల్లో నేర్చుకున్న స్కిల్స్ ప్రదర్శించి వారి ప్రతిభను కనబరిచారు. వారు ప్రదర్శించిన స్కిల్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా,మెడల్స్, మెమొంటోస్ ప్రశంసాపత్రాలను. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూచిపూడి మాస్టర్ డాక్టర్ ఎండి మోహినుద్దీన్, జేసిఐ ట్రైనర్ సైకాలజిస్ట్ సుమన చైతన్య,యోగ మాస్టర్ ఎమ్మెస్సీ గర్మిళ్ల శ్రీనివాస్ రెడ్డి, షిరిడి సాయిబాబా నాటక కళామండలి ఫౌండర్ మాలకొండయ్య, శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి, కరాటే మాస్టర్ శ్రీనివాస్, కర్రసామ్ మాస్టర్ రాహుల్, వెస్టన్ బ్రేక్ మాస్టర్ అభిషేక్, స్పోకెన్ ఇంగ్లీష్ టీచర్ శృతి, ఫోక్ మాస్టర్ దుర్గా స్వామి,పిల్లలు,పిల్లలతల్లిదండ్రులు,అల్ఫోన్సా స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, తదితరులు పాల్గొన్నారు..



## ఓట్ల లెక్కింపు అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకి అనుమతి లేదు

### -144 సెక్షన్ అమలు -పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్



**మంచిర్యాల టౌన్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్ :**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మంచిర్యాల జిల్లా ప్రజలకు,ఎన్నికల సిబ్బంది, వివిద రాజకీయ పార్టీల అభ్యర్థులు,వారి ప్రధాన ఏజంట్లకు,కౌంటింగ్ చేయు సిబ్బంది అందరికీ తెలియజేయునది ఏమనగా మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కంపు మంచిర్యాల జిల్లాలో ఐజా ఇంజనీరింగ్ ముల్కల్లలో ఉన్నందున ప్రజలందరు సహకరించాలని పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ కోరారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్‌లలో ముఖ్యంగా కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 04-06-2024 మంగళవారం ఉదయం 6 గంటల నుండి 05-06-2024 బుదవారం ఉదయం 6 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది అని సీపీ ఉత్తర్వులు జారీ చేసారు. కావున ఈ సమయంలో 5 మంది కంటే ఎక్కువ వ్యక్తులు గుమ్మిగూడడం నిషేదం గలదు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 1 కిలోమిటర్ రేడియస్ వరకు ప్రజలు గుమిగూడవదని,ఎవ్వరూ కూడా టపాసులు కాల్చరాదని,రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు భద్రతా సిబ్బందికి చూపిస్తేనే కౌంటింగ్ కేంద్రనికి లోనికి ప్రవేశం కలదని తెలిపారు. మోబైల్ ఫోన్లు,అగ్గిపెట్టెలు, లైటర్ల వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాల్లోకి తీసుకెళ్లడానికి అవకాశం లేదని, గెలుపొందిన అభ్యర్థులు డిసెంబర్ 04న విజయోత్సవ ర్యాలీలు నిషేధమని తెలిపారు. విజయోత్సవ ర్యాలీలకు నిర్వాహణకు సంబందిత పోలీస్ అధికారుల నుంచి రాత పూర్వకంగా అనుమతి పొందాల్సి ఉంటుందని,ప్రతీ ఒక్కరు పోలీసులకు,రెవెన్యూ సిబ్బందికి,కౌంటింగ్ సిబ్బందికి సహకరించగలరుని కోరారు. ఎవరైన ఈ నియమ నిబంధనలు పాటించని యెడల వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చట్ట రిత్య చర్యలు తీసుకోనబడును అని సీపీ తెలిపారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున ఈ కార్యక్రమానికి హజరయ్యే అధికార, అభ్యర్థులు,ప్రధాన ఏజంట్లు,కౌంటింగ్ ఏజంట్లు, మీడియా ప్రతినిధులు పోలీసు వారు తెలియజేసిన ఈ ఎగువ సూచనల ప్రకారం పాటించాలని రామగుండం కమీషనరేట్ పోలీస్ తరపున విజ్ఞప్తి చేశారు. పైన తెలిపిన సూచనలను ఎవ్వరైన అభ్యర్థులు,ప్రధాన ఏజంట్లు,కౌంటింగ్ ఏజంట్లు దిక్కరించిన,ఇబ్బంది పెట్టిన వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోబడును అని సీపీ హెచ్చరించారు.

## ప్రజా ఫిర్యాదులను స్వీకరించిన ఎస్పీ

**నిర్మల్ ,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రజలకు అవసరమైనపుడు పోలీసు స్పందన పైనే ప్రధానంగా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఫిర్యాదు దారులు హాజరై సమస్యలను తెలియజేసి అర్జీలు సమర్పించారు.



## విద్యుత్ షాక్ తో ఒకరు మృతి

**ముధోల్,జూన్3,సూర్య మేజర్ న్యూస్**

విద్యుత్ షాక్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ముధోల్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సాయికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన మేత్రి నరేందర్ (38) అనే వ్యక్తి తన కొత్త ఇంటి నిర్మాణ పనులు చేస్తున్నాడు. సోమవారం గడ్డపారతో తవ్వుతుండగా ప్రమాదవశాత్తు భూమిలో పాతిన విద్యుత్ వైరు గడ్డపారకు తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లాలో అన్ని రకాల పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి- జిల్లా వ్యవసాయ అధికారి

**ఆదిలాబాద్,జూన్3,సూర్య మేజర్ న్యూస్**

ఆదిలాబాద్ జిల్లాలో వివిధ మండ లాలలో కల (341) విత్తన డీలర్ ల వద్ద 701457పాకెట్ల ప్రత్తి విత్తనాలు అందుబాటులో కలవు కనుక మీ దగ్గరలో కల మండలంలోని విత్తన దుకాణంలో సంప్రదించి కొనుగోలు చేయవచ్చును,కనుక జిల్లా రైతులు విత్తన లభ్యత పై ఎలాంటి ఆందోళన చెందవద్దు అని విన్నపము. జిల్లాలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎస్.ఆదేశాలతో జిల్లా స్థాయి,మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగినది. రైతులకు విత్తన దుకాణా దారుడైన గరిష్ట అమ్మకపు ధర కంటే ఎక్కువ విక్రయించినచో లేదా ప్రత్తి విత్తనాలు అందుబాటులో ఉండి ఇవ్వనిచో మండల వ్యవసాయ అధికారులకు తెలియ జేయాలని అన్నారు.అన్నిరకాల విత్తనాలు ప్రభుత్వంచే ధృవీకరించబడినవి , నాణ్యతా ప్రమాణాలు పాటించబడినవి,అన్నిరకములు కూడా మంచి దిగుబడిని అందించే రకాలే విత్తనాల కొనుగోలు లైసెన్స్ డిలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయములో విధిగా రశీదు పొంది, పంట కాలం పూర్తి అయ్యేవరకు ప్యాకెట్,బిల్లు భద్ర పరుచుకోవాలి.

## కరాటే బెల్ట్ పరీక్ష పోటీలు

**నిర్మల్,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఝాన్సీ లక్ష్మీబాయి ఉచిత కరాటే శిక్షణ ఆధ్వర్యంలో ఆదివారం కరాటే బెల్ట్ పరీక్ష పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంస పత్రాలు కరాటే తరగతికి సంబంధించిన బెల్టులను అందజేశారు. జపాన్ కరాటే



అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజేందర్ సింగ్ భాటియా, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, శిక్షకురాలు మృణాళిని, మాస్టర్లు అమ్ముల భూషణ్, తదితరులున్నారు.

## యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న పారిశుధ్య పనులు

**లోకేశ్వరం,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం హావర్గ గ్రామంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణలో ముమ్మరంగా యుద్ధప్రాతిపదికన పారిశుధ్య పనులు చేపట్టారు. డ్రైయినేజీ నిండిపోవడంతో పూడిక మట్టిని మురికి కాలువల్లోని చెత్తను తొలగించారు.చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని చెత్తను ట్రాక్టర్లో వేయాలని కోరారు.



## ఈనెల 5న ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం

**నిర్మల్ ,జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

ఝాన్సీ లక్ష్మీబాయి ఉచిత కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం ఆర్కే కన్వెన్షన్ హాల్లో బుధవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్నట్లు శిక్షణ సమితి సభ్యులు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలికలు తమ కరాటే విన్యాసాలు ప్రదర్శిస్తారన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## యువకుని మృతి పై కేసు నమోదు

**మందమర్రి టౌన్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్.**



మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్‌కు చెందిన మదిరే శ్యాంసుందర్ (30) అనే యువకుడు మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఉదయం పూట కాలకృత్యాలు తీర్చుకునేందుకు బాత్రూంలోకి వెళ్లిన శ్యాంసుందర్ ఎంతకూ బయటకు రాకపోవడంతో,కుటుంబ సభ్యులు బాత్రూం తలుపు పగలగొట్టి చూడగా,శ్యాంసుందర్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని,వెంటనే 108 కాల్ చేయగా వెంటనే సిబ్బంది చేరుకుని పరిశీలించి శ్యాంసుందర్ చనిపోయినట్లు తెలిపారన్నారు.మృతుని తండ్రి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,మరణానికి గల కారణాలు తెలుసుకునేందుకు మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని,వైద్యుల నివేదిక ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామని ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.

## అవోపా పట్టణ ఎన్నికలు

**నిర్మల్ జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ జిల్లాలోని పెన్షనర్స్ భవన్‌లో అవోపా రాష్ట్ర పరిశీలకులు సిరిపురం శ్రీనివాస్ సమక్షంలో పట్టణ ఎన్నికలు నిర్వహించారు. ఎలక్షన్ ఆఫీసర్‌గా తెలగపల్లి కిరణ్ కుమార్, మంత్రి రమేష్ వ్యవహరించారు.నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా గాదె దయానంద్ కుమార్, నిర్మల్ పట్టణ అధ్యక్షుడిగా జొన్న వినోద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా ప్రపంచ సైకిల్ దినోత్సవం

**నిర్మల్ జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్మల్ సైక్లింగ్ క్లబ్ ఆధ్వర్యంలో సైక్లింగ్ నిర్వహించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి సైక్లింగ్ చేశారు. వైద్యులు నరసింహారెడ్డి మాట్లాడుతూ సైక్లింగ్ చేయడం ద్వారా బరువు తగ్గడంతో పాటు కొవ్వును కరిగిస్తుందని తెలిపారు. సైకిల్ తొక్కడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. సైకిల్ తొక్కడం అలవర్చుకోవాలని కోరారు.




## మాజీ మంత్రిని కలిసిన నాయకులు



**నిర్మల్ జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

విదేశీ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని సోమవారం పలువురు నాయకులు నిర్మల్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు. నాయకులు ధర్మాజీ రాజేందర్, పాకాల రామచందర్, అమరవేణి నర్సాగౌడ్, అనుముల భాస్కర్, శ్రీకాంత్ యాదవ్,భూమేష్, రవి తదితరులు ఉన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ



**మందమర్రి టౌన్, జూన్ 3, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలోని 3వ జోన్ కు చెందిన ఆటో డ్రైవర్ ఖలీల్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు, పేద కుటుంబం కావడంతో ఆయన దహన సంస్కారాలకు ప్రజాసేవ సొసైటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో సేకరించిన 5 వేల రూపాయల నగదును ఖలీమ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అజీమోద్దీన్ మాట్లాడుతూ నిరుపేదలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకు వస్తే, ఏదో ఒక రూపంలో వారికి సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, పట్టణ అధ్యక్షుడు నదిపట రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, సకినాల శంకర్, ఎండి జావిద్ పాషా, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలలో మొక్కలు ఎండకుండా చూడాలి: ఎంపీడీఓ



**లోకేశ్వరం జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలంలోని ధర్మరం గ్రామాన్ని ఎంపీడీఓ సోలమన్ రాజ్ సోమవారం సందర్శించారు. గ్రామంలో చేపడుతున్న పల్లె ప్రగతి పనులను, ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని నిర్వాహకులకు తెలియజేశారు.నర్సరీలలో మొక్కలు ఎండకుండా ప్రతి రోజు రెండు పూటలా నీరు పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## వర్షాకాలంలో ఇబ్బందులు కలగకుండా చర్యలు

**నిర్మల్ జూన్ 3, సూర్య మేజర్ న్యూస్**

వర్షాకాలంలో పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని జౌలి కాలువ పూడికతీత పనులను సోమవారం ప్రారంభించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలువలలో పూడికతీత పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. అన్ని కాలువలలో చెత్త తొలగిస్తామని తెలిపారు. ఇందులో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్ తదితరులున్నారు.